## ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్‌దే విజయం

- పార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 1: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరబోతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, పార్టీ సానుభూతిపరులు చేసిన ప్రచారం, కృషితో ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ గెలువబోతుందని తెలిపారు. ప్రచారంలో పాల్గొని అన్ని విధాలుగా పనిచేసిన పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా ఉన్నాయని, ఏది ఏమైనా ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అభివృద్ధిలో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని నంబర్‌వన్ స్థానానికి తీసుకుపోతామని స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఒక చిన్న సంఘటన కూడా చోటు చేసుకోలేదని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు కవ్వింపు చర్యలకు పాల్పడి, చిన్న గొడవ జరిగినా బీసీ, ఓసీ వివాదంగా మార్చేందుకు కుట్రలు చేశారన్నారు. ఎన్నికల బరిలోకి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అనే మరో వ్యక్తిని బరిలో దింపి తనను దెబ్బకొట్టాలని విశ్వప్రయత్నం చేశారన్నారు. సదరు స్వతంత్ర్య అభ్యర్థి సుధీర్‌రెడ్డికి కేటాయించిన బకెట్ గుర్తును తన గుర్తు ఈసారి బకెట్ గుర్తు అంటూ ప్రచారం చేశారన్నారు. ఈ విషయంలో సీఈఓ వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కొందరు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కు అయ్యి తమ పార్టీలకు కాకుండా సుధీర్‌రెడ్డిని ఓడించాలని ఒక్కటయ్యారని విమర్శించారు. మొత్తంగా ఎల్బీనగర్‌లో తొలిసారి బీఆర్ఎస్ జెండా ఎగురబోతోందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని బంజారా మహిళా సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా బొల్లారం పరిధిలోని డిజైర్ ఎయిడ్స్ సంరక్షణ కేంద్రంలో ఉన్న విద్యార్థులకు పోషకాహారాన్ని అందజేశారు.

*– సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)*

# భవితవ్యం నిక్షిప్తం

- ఈసారి పోలింగ్ 50 శాతం లోపే..
- ఆసక్తి చూపని సగం మంది ఓటర్లు
- ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,93,712 పోలైన ఓట్లు 2,91,347
- పోలింగ్ శాతం 49.07గా నమోదు
- ఎన్నికల బరిలో 48 మంది అభ్యర్థులు
- తమదే విజయం అంటూ అన్ని పార్టీల అభ్యర్థుల ధీమా
- బూత్‌ల వారీగా తమకు వచ్చిన ఓట్లపై ఆరా
- ఏయే ప్రాంతాల్లో ఆధిక్యం వస్తుందనే అంచనా
- ఎవరికి వారుగా విశ్లేషణలు
- ఆదివారం ఓట్ల లెక్కింపు.. మధ్యాహ్నానికే ఫలితాలు

ఎల్బీనగర్, డిసెంబర్ 1: ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో ఓటింగ్‌కు సగం మంది ఆసక్తి చూపలేదు. ఈసారి కూడా 50 శాతం లోపే పోలింగ్ జరిగింది. ఎల్బీనగర్ నియోకవర్గంలోని పదకొండు డివిజన్లలోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. మొత్తంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో 49.07 శాతంతో 2,91,347 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 1,49,827, మహిళలు 1,41,492, ఇతరులు 28 మంది ఓటేశారు. ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానంలో బరిలో ఉన్న 48 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు తేల్చేశారు. ఎల్బీనగర్ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మధుయాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థిగా సామ రంగారెడ్డితో పాటు మరో 45 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 5,93,712 మంది ఓటర్లలో తమ నూతన శాసనసభ్యుడిని ఎన్నుకునేందుకు సగానికి తక్కువ మందే ఓట్లు వేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్ల పరిధిలోని 235 ప్రాంతాల్లో 570 పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దివ్యాంగులు, వృద్ధులు (80ప్లస్) కోసం ముందస్తుగానే ఓటింగ్ జరిగింది. ఇలా మొత్తం 421 ఓటర్లు ఉండగా వారిలో 410 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం ఏర్పాటైన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో 50 శాతం లోపే ఎన్నికల పోలింగ్ జరుగుతూ వస్తోంది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న వారు తమ ఇతర స్వస్థలాలకు వెళ్లి ఓటింగ్‌లో పాల్గొంటుండటంతో ఇక్కడ ఓటర్లు లేక 50 శాతానికంటే తక్కువ ఓట్లు నమోదయ్యాయి. తొలి రెండు గంటల్లో ఉదయం 9 గంటలకు 5.6 శాతం, ఉదయం పదకొండు గంటల వరకు 11.18 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 24.05 శాతం, సాయంత్రం మూడు గంటల వరకు 36.63 శాతం నమోదు కాగా సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి మొత్తంగా 49.07 శాతంతో మొత్తం 2,91,347ఓట్లు పోలయ్యాయి.

**ఎన్నికలు జరిగిన**

| సంవత్సరం | పోలైన ఓట్లు | పోలింగ్ శాతం |
|---|---|---|
| 2009 | 1,95,541 | 47.38 |
| 2014 | 2,50,852 | 47.36 |
| 2018 | 2,44,841 | 49.58 |
| 2023 | 2,91,347 | 49.07 |

ఎల్బీనగర్ నియోజకవర్గం 2009లో ఏర్పడింది. నాటి నుంచి ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. నాలుగు పర్యాయాలు కూడా 50 శాతం లోపే ఓట్లు పోలయ్యాయి. 2009లో 47.38 శాతంతో 1,95,541 ఓట్లు పోల్‌కాగా, 2014లో 47.36 శాతంతో 2,50,852 ఓట్లు పోలయ్యాయి. 2018లో 49.58 శాతంతో 2,44, 841 పోల్ కాగా తాజాగా 2023 తాజా ఎన్నికల్లో 49.07 శాతంతో మొత్తం పోలైన ఓట్లు 2,91,347 పోల్ అయ్యాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలో వివిధ జిల్లాలకు చెందిన ఓటర్లు చాలా మంది ఉన్నారు. వారు ఓటరు లిస్టుల్లో తమ పేర్లను నమోదుచేయించుకుంటున్నారే తప్ప ఇక్కడ ఓటు వేయకుండా తమ స్వస్థలాలు ఉన్న నియోజకవర్గాలకు తరలిపోతున్నారు. దీంతో ఇక్కడ పోలింగ్ శాతం తగ్గుతోందని తెలుస్తోంది.

### ఎవరి ధీమా వారిదే..

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికలు ముగిసిన తర్వాత అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ గెలుపు ఖాయమంటూ ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన గెలుపు ఖాయమని పేర్కొంటున్నారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ తన గెలుపు ఖాయమని తెలిపారు. అదే రీతిలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు సైతం తమ గెలుపు ఖాయమని, తమకే ఓటర్లు మద్దతు పలికారని ధీమాతో ఉన్నారు.

# తగ్గిన పోలింగ్.. పెరిగిన టెన్షన్

- అభ్యర్థుల్లో ఉత్కంఠ
- మలక్‌పేటలో 41.32శాతం పోలింగ్
- యాకుత్‌పురాలో 38.69 శాతం పోలింగ్ నమోదు

సైదాబాద్, డిసెంబర్ 1: మలక్‌పేట, యాకుత్‌పురా అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ శాతం చాలమేరకు తగ్గింది. మలక్‌పేటలో 41.32శాతం, యాకుత్‌పురా నియోజకవర్గంలో 38.69 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. రెండు నియోజకవర్గాల్లోని మున్సిపల్ డివిజన్లలో పోలింగ్ పరిశీలిస్తే కాలనీల కంటే బస్తీల్లోనే పోలింగ్ శాతం ఎక్కువగా నమోదయ్యింది. చదువుకున్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసస్తి చూపిచంకపోవడంతో ఓటింగ్ శాతం చాలమేరకు తగ్గింది.

2014లో మలక్‌పేట నియోజకవర్గంలో 54శాతం ఓటింగ్ నమోదుకాగా, 2018లో 41.61 శాతం, 2023లో 41.32శాతం ఓటింగ్‌కు పరిమితం కావటంతో అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి జీహెచ్ఎంసీ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పత్రికలు, ప్రసారమద్యమాలు, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్ని ప్రయత్నాలు చేసిన వృథా ప్రయాసగానే మిగిలింది. అనేక మార్గాల ద్వారా ఎన్ని ప్రయత్నాలు చేసి, అవగాహన కల్పించిన నగర ప్రజలను ఓట్లు వేసే విధంగా చేయటంలో విఫలమయ్యారు.

### గెలుపుపై.. ఎవరి ధీమా వారిదే..

మలక్‌పేట నియోజకవర్గం పరిధిలో ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు తమ గెలుపుపై ఎవరి ధీమా వారిలో కనిపిస్తుంది. ఓటింగ్ శాతంపై ఆరా తీస్తూ తమ అంచనాలను బేరీజు వేసుకుంటున్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గటంతో అభ్యర్థుల్లో గెలుపుపై ఎవరికి దక్కోనోనని తీవ్ర టెన్షన్‌తో అభ్యర్థులు ఉన్నారు. పోలింగ్ శాతం తగ్గటంతో ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు దృష్టి సారించి తమ అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తాయని అభ్యర్థులు ధీమాగా ఉండి, మొండి ధైర్యం ప్రదర్శిస్తూ, ఏదీ ఎమైనా ప్రజా తీర్పుకు కట్టుబడి ఉండటానికి ఇప్పటి నుంచే అభ్యర్థులు మానసికంగా సిద్ధమతున్నట్లుగా కనిపిస్తుంది. ఏదీఏమైనా ఆదివారం అభ్యర్థుల భవితవ్యం తెలిపోతుండటంతో మలక్‌పేట అదృష్టం ఎవ్వరికీ వరించనుందో తెలిసిపోనుండటంతో అంతవరకు అభ్యర్థులు, ఓటర్లు టెన్షన్‌ను భరించక తప్పదు.




## ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకుని నివారణకు కృషిచేయాలి

హయత్‌నగర్, డిసెంబర్ 1: ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకుని దాని నివారణకు కృషిచేయడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ తెలిపారు. శుక్రవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నపభ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు పి.విద్యాసాగర్, కళాశాల పిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేశ్ రెడ్డి, అధ్యాపకులు ఎం.చెన్నోజి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అవగాహన ర్యాలీ..**

మన్సూరాబాద్, డిసెంబర్ 1: ఎయిడ్స్ డే సందర్భంగా ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖాన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కామినేని నుంచి ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్ద ఎత్తున డాక్టర్లు, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంఎస్ఆర్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.అంజయ్య, డాక్టర్ జె.హరికిషన్, డాక్టర్ రత్నాచారి, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సురేశ్, డాక్టర్ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION : RANGAREDDY DISTRICT :: AT L.B. NAGAR, HYDERABAD**

C.C. No. 250 OF 2023

Between:
Ronanki Taviti Naidu ... Complainant
And
1. M/s. Regal Real Estates, and 5 others ... Opposite Parties

To,
Mr. Kanmarlapudi Surendra Babu, S/o Venkateshwarlu, aged about 48 years, Occ: Business, Partner of M/s Regal Real Estates, R/o. Flat No. 102, Said Residency, Sai Nagar colony, L.B.Nagar, R.R.Dist. Cell No. 6309735999

NOTICE

Please take notice that, the C.C.No. 250/2023 on the file of the Hon'ble District consumer Disutes Redressal commission, Ranga Reddy stands posted to **02.01.2024** for your appearance. Therefore, you are hereby informed to appear before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District, in the premises of Ranga Reddy PDJ Court complex, NTR Nagar, L.B. Nagar, Hyderabad on **02.01.2024** at 10.30 a.m., failing which, the Hon'ble District Consumer Disputes Redressal Commission, Rangareddy District may proceed to settle the dispute in your absence.

// By the orders of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Renga Reddy District//

Sd/- **K.Visweswara Rao,** Advocate
H.No. 2-3-103/1, Adarsh Nagar Colony, Road No.1/C, Behind Amaravati Restaurant Nagole, Hyderabad-68, Ph.No. 9440455188